**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17.04.2021.**

# గంజాయి సేవించే వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన టాస్క్‌ఫోర్స్

విజయవాడ నగరంలో గంజాయి సేవించే వారికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరంలో వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో మరియు కళాశాలలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాలను టాస్క్‌ఫోర్స్ అధికారులు మరియు సిబ్బందితో నిర్వహించడం జరుగుతోంది.

ఇందులో భాగంగా కమీషనరేట్ నందు వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన 10 మంది వ్యక్తులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ది.17.04.2021వ తేదీన టాస్క్‌ఫోర్స్ కార్యాలయం వద్ద టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. శ్రీ డా॥ కె.వి.శ్రీనివాసరావు మరియు టాస్క్‌ఫోర్స్ ఏ.సి.పి. శ్రీ జి.వి.రమణమూర్తి మరియు శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ గారలు కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కలిగించడం జరిగింది. గంజాయి సేవించడం వలన అనేక అనారోగ్య సమస్యలకులోనై చివరకు మృతి చెందుతున్నారని, గంజాయి వలన కలిగే వివిధ రకాల దుష్పరిణామాలను తెలియజేస్తూ, ఈ వ్యసనం నుండి బయటకు వచ్చి సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి శ్రీ డా॥కె.వి.శ్రీనివాసరావు, ఏసిపిలు శ్రీ జి.వి.రమణమూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ, ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్ మరియు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--x--